Follow: @ANNTELUGU
08-09-2026
ANN తెలుగు
# మహా పత్రిక
మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 230 పేజీలు-08 వెల-రూ.1
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర

: సీపీఎం నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణసభలో సీఎం

**హైదరాబాద్, మహా :** ఎస్ఐఆర్‌ను ఆయుధంగా చేసుకుని తెలంగాణ రాష్ట్రంలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ ఏకమై మోదీ సర్కారుపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ ఉపాధ్యక్షుడు, సీపీఎం సీనియర్ నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్‌లపై విమర్శలు చేశారు. రాష్ట్రంలో పేదలు, గిరిజనుల ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నుంచి వలస వెళ్లిన వేల మంది పేదల ఓట్లను ఈసీ తొలగిస్తోందని ఆరోపించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీ వ్యతిరేకుల ఓట్లను తొలగిస్తున్నారని

మిగతా 2వ పేజీలో

టాప్ న్యూస్

### కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారు



- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- నీళ్ళ విషయంలో కేసీఆర్ కు నాలెడ్జ్ లేదు

04

### అక్టోబర్ 7 వరకు సర్




- క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు గడువు పొడిగింపు
- నవంబర్ 5లోపు దరఖాస్తుల పరిష్కారం. ఎన్నికల సంఘం ప్రకటన

03

### పోలీసులపై దాడులు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కేసు



- తాతా మధుతో పాటు నవీన్ కుమార్ రెడ్డిపై కూడా వేటుపడే ఛాన్స్

02



### 12 వరకు తెలంగాణ అసెంబ్లీ

- బీఏసీలో కీలక నిర్ణయాలు
- 22ఏ భూములపై న్యాయ విచారణకు బీజేపీ పట్టు.
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు ఆమోదం.
- 25 ప్రధాన అంశాలపై చర్చకు ప్రతిపక్షాల డిమాండ్.

02

నందూస్ వరల్డ్ యూట్యూబర్

### నందన అరెస్ట్

- ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగింత

02

### మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

02

- రాజకీయ విమర్శలు ఓకే.. మహిళలను కించపరిచే మాటలకు మాత్రం చోటు లేదు.
- జయలలిత అవమాన ఘటనను గుర్తుచేసిన విజయ్.
- చట్టపరమైన చర్యలు తప్పవని సీఎం విజయ్ హెచ్చరిక స్పష్టీకరణ



### స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- టీడీపీ నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం.
- కూటమిలో సఖ్యతగా ఉండాలి.
- నేతల మధ్య గ్యాప్‌లు ఉండకూడదు.
- ప్రతి నియోజకవర్గంలో 25 ప్రాధాన్యతాంశాలు.
- ఎమ్మెల్యేలకు చంద్రబాబు టార్గెట్లు.

02







## అసెంబ్లీ చరిత్రలో బ్లాక్ డే

# సభాపతి కంటతడి

### స్పీకర్ ఎవడ్రా.. ఆ లం.. కొడుకు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతామధు

- తన తల్లిని దూషించారని కంటతడి పెట్టిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- పోలీసులపై చేయి చేసుకున్న కేటీఆర్, ఎమ్మెల్సీలు పోచంపల్లి, నవీన్ కుమార్ రెడ్డి
- మహిళా పోలీసుల ముందే చొక్కాలు విప్పేసిన హరీష్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- తోపులాటలో కేటీఆర్, జగదీష్ రెడ్డికి స్వల్ప గాయాలు
- సబితా ఇంద్రారెడ్డిని ముందుకు తోసేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు
- సునితా లక్ష్మారెడ్డి చీర లాగారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆగ్రహం.. రణరంగంగా అసెంబ్లీ
- స్లోగన్స్ టీషర్ట్ లతో సభకు రావడం.. సభా సంప్రదాయాలకు విరుద్ధమన్న అసెంబ్లీ వ్యవహారాల మంత్రి
- స్వతంత్ర భారతంలో ఏ స్పీకర్ కు ఇలాంటి అవమానం జరగలేదన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కేసీఆర్ క్షమాపణలు చెప్పాలని, ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు చేయాలని సీఎం, కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల డిమాండ్
- కేసీఆర్ క్షమాపణలు చెప్పాలన్న బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి
- అనుచిత వ్యాఖ్యలను తేలికగా తీసుకోబోమన్న స్పీకర్.. నేడు అసెంబ్లీలో తీర్మానం

**హైదరాబాద్, మహా :** తెలంగాణ అసెంబ్లీ రణరంగంగా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ స్పీకర్ అన్న మర్యాద లేకుండా ఎవడ్రా స్పీకర్, ఎవడ్రా మీకు అధికారం ఇచ్చింది అంటూ ఏక వచన సంబోధన చేయటమే కాకుండా అసభ్య పదజాలంతో దూషించడంతో ఒక్కసారిగా నేతలంతా నివ్వెరపోయారు. ఆ లం..కొడుకు అంటూ నోరు జారడంతో స్పీకర్ ను అవమానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీని తక్షణమే సభ్యత్వం రద్దు చేయడంతో పాటు ఇలా చేయమని రెచ్చగొట్టి పంపిన కేసీఆర్ సభకు వచ్చి క్షమాపణ చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు

మిగతా 2వ పేజీలో





### నా గుండె తరుక్కుపోయింది

- స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆవేదన
- ఆ వ్యాఖ్యలను తేలిగ్గా తీసుకోం

02

స్వతంత్రభారతంలో..

## ఇంత అవమానం ఎన్నడూ జరగలేదు

- కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి
- దారుణంగా ప్రవర్తించిన ఎమ్మెల్సీని బర్తరఫ్ చేయాలి
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మహా :** స్వతంత్ర భారతంలో సభాపతికి ఇలాంటి అవమానం గతంలో ఎప్పుడూ జరగలేదని, ఇలాంటి భాష వాడిన సభ్యుడిని డిస్మిస్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఖండించే అంశంపై సభలో చర్చ జరిగింది. తాను అన్ని సభలను చూశానని, కానీ ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదన్నారు. ఇలాంటి వాటిని క్షమిస్తే చట్టసభలకు గౌరవం

మిగతా 2వ పేజీలో

### మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

02

- రాజకీయ విమర్శలు ఓకే.. మహిళలను కించపరిచే మాటలకు మాత్రం చోటు లేదు.
- జయలలిత అవమాన ఘటనను గుర్తుచేసిన విజయ్.
- చట్టపరమైన చర్యలు తప్పవని సీఎం విజయ్ హెచ్చరిక స్పష్టీకరణ

### ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోలేరు

- హైకోర్టు కీలక ఆదేశాలు.
- మహిళా ఎమ్మెల్యేలపై దురుసు ప్రవర్తనపై సీరియస్.
- సభలో సభ్యులు తప్పు చేస్తే స్పీకరే చర్యలు తీసుకోవాలి: తెలంగాణ హైకోర్టు

04



### స్పీకర్‌కు క్షమాపణ చెప్పిన తర్వాతే మిగిలిన ఎజెండా

- ఎమ్మెల్యేలు అదే కోరుతున్నారు
- కేసీఆర్ సభకు వచ్చి క్షమాపణలు చెప్పాలి
- అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు

02





### శాసనసభ కాదు.. దుశ్శాసనసభ

04

## అసెంబ్లీ చరిత్రలో బ్లాక్ డే
# సభాపతి కంటతడి

( మొదటి పేజీ తరువాయి)



. తనకు జరిగిన అవమానంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఒక దశలో భావోద్వేగానికి లోనై సభలోనే కంటతడి పెట్టారు. నల్ల టీషర్ట్ లపై స్లోగన్స్ రాసుకుని వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సభలోకి అనుమతించకపోగా, అసెంబ్లీ ప్రాంగణలంలోనే అడ్డుకుని స్లోగన్స్ ఉన్న టీషర్ట్స్ ను నిబంధనల ప్రకారం అనుమతించమని పోలీసులు స్పష్టం చేశారు. దీంతో కోపోద్రిక్తుడైన హరీష్ టీషర్ట్ విప్పేసి.. బనియన్ పైనే తమను లోపలికి పంపాలని డిమాండ్ చేశారు. హరీష్ తరహాలో మరికొందరు ఎమ్మెల్యేలు కూడా మహిళా పోలీసుల ముందే చొక్కాలు విప్పడంతో పోలీసులు షాకయ్యారు. మరోవైపు తమను పంపాల్సిందేనంటూ పోలీసులను బెదిరించడంతో పాటు నెట్టివేయగా, ఓ సభ్యుడు పోలీసు కాలర్ కూడా పట్టుకున్నారు. కేటీఆర్ పోలీసులపై చేయి చేసుకున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలపగా, నవీన్ రెడ్డి తీవ్రంగా బూతులు మాట్లాడారు. ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాసరెడ్డిలు కూడా చేయిచేసుకున్నట్లు కాంగ్రెస్ సభ్యులు వీడియో ఫుటేజీతో ఫిర్యాదుచేశారు. వీడియో ఫుటేజ్ ఆధారంగా మరికొందరు సభ్యులపై కూడా చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. మంగళవారం కూడా స్పీకర్ అంశంపై చర్చ జరిగిన తర్వాతనే మిగతా అంశాలు ముందుకు కదిలే అవకాశం ఉంది. సభ్యుడి సభ్యత్వ రద్దు చేయాలని శాసనసభలో తీర్మానం చేసి కౌన్సిల్ కు పంపనున్నారు. స్పీకర్ కు జరిగిన అవమానంపై మిగతా పార్టీలు కూడా తీవ్రంగా స్పందించాయి. మరోవైపు తోపులాటలో జగదీష్ రెడ్డి కిందపడగా, కేటీఆర్ కు, శంభీపూర్ రాజుకు కూడా స్వల్ప గాయాలయ్యాయి.

# నా గుండె తరుక్కుపోయింది

**స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆవేదన**
**ఆ వ్యాఖ్యలను తేలిగ్గా తీసుకోం**

**హైదరాబాద్, మహా :** అసెంబ్లీ వేదికగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై స్పీకర్ ప్రసాద్ కుమార్ స్పందించారు. మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ తాతా మధు అసెంబ్లీ గేట్ వద్ద తనపై చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై చేసిన వ్యాఖ్యలకు సభలో మంత్రి సీతక్క కన్నీరు పెట్టుకోవడాన్ని ఆయన ప్రస్తావించారు. గత ఐదేళ్లుగా మంత్రి సీతక్క తనకు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా రాఖీ కడుతున్నారని గుర్తుచేశారు. అలాంటి సోదరి లాంటి మంత్రి సభలో తనను అవమానించారంటూ కన్నీరు కారుస్తుంటే తన గుండె తరుక్కుపోయిందని, సభలోనే తన దు:ఖం అసలు ఆగలేదని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. సభాపతి స్థానంలో ఉన్న తనను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలను తేలికగా తీసుకోబోమన్న సంకేతాలను స్పీకర్ ఇచ్చారు. ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై త్వరలోనే శాసనసభలో ప్రత్యేకంగా ఓ తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. ఆ తీర్మానాన్ని తదుపరి చర్యల నిమిత్తం శాసనమండలికి పంపుతామని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు.

# 12 వరకు తెలంగాణ అసెంబ్లీ

- **బీఏసీలో కీలక నిర్ణయాలు.**
- **22ఏ భూములపై న్యాయ విచారణకు బీజేపీ పట్టు.**
- **ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు ఆమోదం.**
- **25 ప్రధాన అంశాలపై చర్చకు ప్రతిపక్షాల డిమాండ్.**

**హైదరాబాద్: మహా :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 12వరకు జరగనున్నాయి. అసెంబ్లీతో పాటు శాసనమండలి సమావేశాలను కూడా వారం రోజుల పాటు కొనసాగించనున్నారు. చర్చించాల్సిన అంశాలు అధికంగా ఉన్న నేపథ్యంలో అవసరమైతే సమావేశాలను మరిన్ని రోజులు పొడిగించే అంశంపై మరోసారి బీఏసీ సమావేశమై నిర్ణయం తీసుకుకోవాలని నిర్ణయించారు. వినాయకచవితి ఈ నెల 14న ఉన్న నేథ్యంలో అన్ని గ్రామాలు, నియోజకవర్గాల్లో పండుగ వాతావరణం ఉంటుంది. వినాయకచవితి సమయంలో బందోబస్తు అవసరాల రీత్యా అసెంబ్లీ నిర్వహణకు పోలీసు బందోబస్తు కొనసాగించలేరు. ఈ నేపథ్యంలో 12తో అసెంబ్లీ ముగియనుంది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, 22ఏ భూముల వ్యవహారం, రైతుల సమస్యలు, సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ హామీల అమలు తదితర అంశాలపై అధికార, ప్రతిపక్ష సభ్యులు తమ వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. సభా సమావేశాల్లో 22ఏ భూముల వ్యవహారం ప్రధాన రాజకీయ అంశంగా మారింది. నిషేధిత ఆస్తుల జాబితాలో భూములను చేర్చడం, తొలగించడం, ఆయా భూములపై నెలకొన్న వివాదాలపై సమగ్ర విచారణ జరపాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ వ్యవహారంపై సాధారణ చర్చతో సరిపెట్టకుండా సిట్టింగ్ న్యాయమూర్తితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని బీజేపీ నేతలు పట్టుబడుతున్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశానికి కూడా బీఏసీ అజెండాలో చోటు కల్పించింది. పెండింగ్ ఫీజు బకాయిలు, విద్యార్థులు మరియు విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు, ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ఇంకా చెల్లించాల్సిన బకాయిలపై సభలో చర్చ జరిగే అవకాశం ఉంది.

# ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోలేరు

- **హైకోర్టు కీలక ఆదేశాలు.**
- **మహిళా ఎమ్మెల్యేలపై దురుసు ప్రవర్తనపై సీరియస్.**
- **సభలో సభ్యులు తప్పు చేస్తే స్పీకరే చర్యలు తీసుకోవాలి: తెలంగాణ హైకోర్టు**

**హైదరాబాద్: మహా :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజు అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద చోటుచేసుకున్న ఉద్రిక్తతలు, పోలీసుల తీరుపై వివాదం ముదిరిన నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు జోక్యం చేసుకుంది. శాసనసభ, శాసనమండలి సమావేశాలకు హాజరయ్యే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ప్రజాప్రతినిధులు తమ విధులకు హాజరవుతున్న సమయంలో పోలీసుల జోక్యం సరికాదని తేల్చిచెప్పింది.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అత్యవసరంగా హైకోర్టును ఆశ్రయించడంతో ఈ పిటిషన్‌పై ధర్మాసనం విచారణ చేపట్టింది. అసెంబ్లీ, మండలి సమావేశాలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకోరాదని కోర్టు స్పష్టం చేసినట్లు సమాచారం. శాసనసభ్యులు సభకు హాజరయ్యే హక్కును పోలీసులు తమ చర్యల ద్వారా నిరోధించకూడదని పేర్కొంది.సభలో సభ్యులు ఏదైనా నిబంధన ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు మాత్రమే ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. శాసనసభ్యులపై పోలీసులు స్వయంగా చర్యలు తీసుకునే అధికారం లేదని పేర్కొన్నట్లు సమాచారం. సభా వ్యవహారాలు, సభ్యుల ప్రవర్తనకు సంబంధించిన అంశాల్లో శాసనసభా నియమాలు, స్పీకర్ అధికారాలే కీలకమని ధర్మాసనం స్పష్టం చేసింది.అసెంబ్లీ సమావేశాల తొలిరోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వచ్చిన సమయంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. నినాదాలతో కూడిన టీషర్టులతో అసెంబ్లీ ప్రాంగణంలోకి వెళ్లేందుకు పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు.

**మహిళా ఎమ్మెల్యేలపై ఘటనపై తీవ్ర ఆగ్రహం**

నిరసనల సందర్భంగా మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారన్న ఆరోపణలను హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. మహిళా ప్రజాప్రతినిధులపై దాడి లేదా అనుచితంగా ప్రవర్తించిన పోలీసు సిబ్బందిని గుర్తించాలని ఆదేశించింది. బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించినట్లు సమాచారం. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల ప్రవర్తనకు సంబంధించిన అంశంపై ప్రభుత్వం పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. ఘటనకు సంబంధించిన వివరాలను కోర్టు ముందుంచాలని ప్రభుత్వ తరఫు న్యాయవాదికి నోటీసులు జారీ చేసింది.ప్రజాప్రతినిధుల విధులకు ఆటంకం కలిగించే విధంగా పోలీసులు వ్యవహరించకూడదని కోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో అసెంబ్లీ పరిసరాల్లో జరిగిన పరిణామాలపై రాజకీయంగా మరింత చర్చ మొదలైంది. సభకు వెళ్లే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల విషయంలో పోలీసుల పాత్ర, శాసనసభ స్పీకర్ అధికారాలపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఇరువైపుల వాదనలు విన్న అనంతరం ఈ కేసు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. అప్పటిలోగా ప్రభుత్వం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది.అసెంబ్లీ సమావేశాల తొలిరోజే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పోలీసుల మధ్య చోటుచేసుకున్న వివాదం రాజకీయ దుమారం రేపగా.. తాజాగా హైకోర్టు జోక్యంతో వ్యవహారం న్యాయస్థానం పరిధిలోకి వెళ్లింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సభకు హాజరు కాకుండా పోలీసులు అడ్డుకోవడంపై కోర్టు స్పష్టమైన వైఖరి వ్యక్తం చేయడం, మహిళా ఎమ్మెల్యేలపై దురుసు ప్రవర్తనకు పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడం ఈ కేసులో కీలక పరిణామంగా మారింది.

# స్వతంత్రభారతంలో..
# ఇంత అవమానం ఎన్నడూ జరగలేదు

( మొదటి పేజీ తరువాయి )



, మర్యాద ఉండదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అసభ్యకర భాషను వాడిన సభ్యుడి చేత కేసీఆర్ రాజీనామా చేయించాలని సీఎం డిమాండ్ చేశారు. వాయిదా అనంతరం శాసనసభ ప్రారంభమైన తరువాత స్పీకర్‌కు అవమానం జరిగిందని, ఆ అంశంపై చర్చ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ముందుగా 22ఏ పై చర్చ జరపాలని బీజేపీ డిమాండ్ చేసింది. కమలం సభ్యుల తీరును ముఖ్యమంత్రి తప్పుపట్టారు. బీఆర్ఎస్ నేతల అపవాదును బీజేపీ నేతలు ఎందుకు మోస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. స్పీకర్‌కు అవమానం జరిగిన ఈరోజు తెలంగాణకు చీకటి రోజు అని, ఈరోజు నాలుగు కోట్ల ప్రజలకు అవమానం జరిగిన రోజు అని సీఎం ప్రకటించారు. కేసీఆర్ తన ఎమ్మెల్యేలను నిన్న పిలిపించుకుని స్పీకర్‌పై ఉసిగొల్పారని ఆరోపించారు. ఇది అనాలోచితంగా జరిగిన చర్య కాదని, పథకం ప్రకారం జరిగిందేనని పేర్కొన్నారు.

**వైద్యుడినే గాయపరిచినట్లు**

స్పీకర్‌ను అవమానించడమంటే వైద్యం చేసే వైద్యుడినే గాయపరిచినట్టు ఉందని సీఎం అన్నారు. సభాపతికి జరిగిన అవమానం సభకు జరిగిన అవమానంగానే భావించాలని, స్పీకర్‌కు జరిగిన అవమానంపై చర్చకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు. స్పీకర్‌కు జరిగిన అవమానంపై చర్చ తర్వాత ఏ అంశంపైనైనా చర్చిద్దామని తెలిపారు.

**అసభ్యకర భాషను వాడిన సభ్యుడిని బర్తరఫ్ చేయాలి : ఏలేటి**

స్పీకర్‌పై తాతా మధు వాడిన భాషను తమ పార్టీ ఖండిస్తోందని బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. స్పీకర్‌పై అసభ్యకర భాషను వాడిన సభ్యుడిని బర్తరఫ్ చేయాలన్నారు. తాతా మధు వ్యాఖ్యలకు బాధ్యతగా కేసీఆర్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ క్షమాపణ చెప్పాలి : బీఆర్ఎస్ సభ్యుల తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు మంత్రి సీతక్క. స్పీకర్‌పై అత్యంత హేయమైన భాష వినియోగించారని, ఆ సభ్యులపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. తాతా మధు వ్యాఖ్యలకు బాధ్యత వహించి కేసీఆర్ క్షమాపణ చెప్పాలన్నారు.

# స్పీకర్‌కు క్షమాపణ చెప్పిన తర్వాతే మిగిలిన ఎజెండా

- **ఎమ్మెల్యేలు అదే కోరుతున్నారు**
- **కేసీఆర్ సభకు వచ్చి క్షమాపణలు చెప్పాలి**
- **అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, మహా :** అసెంబ్లీ స్పీకర్‌పై అత్యంత హేయంగా వ్యాఖ్యలు చేసిన తమ పార్టీ ఎమ్మెల్సీ వ్యాఖ్యలను కేటీఆర్, హరీష్‌రావులు ఇప్పటివరకు ఖండించలేదని, కనీసం స్పందించలేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. సోమవారం ఆయన సీఎల్పీలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, స్పీకర్ తల్లిని దూషించేలా వ్యాఖ్యలు చేయడం ఎందుకు సమంజసమని, ఈ వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎందుకు ఖండించలేదని నిలదీశారు. స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ నేతలు క్షమాపణ చెప్పాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ డీఎన్ఏలోనే దళిత వ్యతిరేకత ఉందని, గతంలో దళిత డిప్యూటీ సీఎం రాజయ్యను కేసీఆర్ బర్తరఫ్ చేశారని, కడియం శ్రీహరిని సభలో అవమానించారని శ్రీధర్ బాబు తెలిపారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ మనోవేదనకు గురై కన్నీళ్లు పెట్టుకున్నారని, బీఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీగా నిరూపించుకుంటోందని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ సభకు వచ్చి ఘటనపై స్పందించాలని, కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**తీవ్ర మనస్థాపం చెందారు**

అసెంబ్లీ ఆవరణలో జరిగిన ఘటనపై తమ దళిత ఎమ్మెల్యేలు తీవ్ర మనస్థాపం చెందారని శ్రీధర్ బాబు అన్నారు..స్పీకర్‌కు క్షమాపణ చెప్పిన తర్వాతే మిగిలిన ఎజెండా తీసుకోవాలని ఎమ్మెల్యేలు అభిప్రాయపడుతున్నారని, అసెంబ్లీ, శాసనమండలి ప్రాంగణంలోని అన్ని అధికారాలు స్పీకర్, చైర్మన్‌కు ఉంటాయని శ్రీధర్ బాబు చెప్పారు. ప్రాంగణంలోకి ఎంటర్ అయిన తర్వాతే బీఆర్ఎస్ నేతల ప్రవర్తన కారణంగా సిబ్బంది అడ్డుకున్నారని, పోలీసు సిబ్బంది కోరినా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. ఎన్ని రోజులైనా అసెంబ్లీ నడపడానికి మేం సిద్ధంగా ఉన్నామని స్పీకర్‌కు తెలిపామని, సభ నిర్వహణలో బీఏసీ నిర్ణయం ప్రకారం నడుచుకుంటామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. సభలో, సభ బయట సభ్యుల భాషపై చర్చించాలని బీఏసీలో ప్రస్తావించామన్నారు.

**శాసనసభ్యులుగా ఉండి పోలీసులపై దాడి..**

శాసనసభ్యులుగా ఉండి పోలీసులపై దాడి చేశారని, ఒక బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోలీస్ కాలర్ పట్టుకున్నాడని, పోలీసులపై దాడి స్పష్టంగా కనిపించిందని శ్రీధర్ బాబు అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న తాము ఏనాడు పోలీసులపై ఈ విధంగా దాడులు చేయలేదని, కేటీఆర్ స్వయంగా పోలీసులపై దాడి చేసినట్లు కనిపించిందని ఆయన ఆరోపించారు. కేటీఆర్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డిలు దాడి చేసినట్లు వీడియోల్లో కనిపిస్తోందని ఆరోపణలు గుప్పించారు. అసభ్య పదజాలంతో పోలీసులు దూషించారని, తమ సభ్యుల ప్రవర్తనపై కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే హుందాగా ఉంటుందని శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వమే రూల్స్ రూపొందించిందని, బ్యాడ్జీలు, ప్లకార్డులు నిషేధమని వాళ్లే చెప్పారని శ్రీధర్ బాబు తెలిపారు. టీషర్టులపై స్లోగన్స్ వేసుకుని రావడం సభా సాంప్రదాయాలకు విరుద్ధమన్నారు. రాహుల్ గాంధీ వేసుకున్న టీషర్టుపై ప్రింట్ లేదని, బ్లాక్, వైట్, పింక్ ఏదైనా కలర్లు వేసుకోవచ్చన్నారు. టీషర్టులపై స్లోగన్స్ వేసుకుని వస్తే దాన్ని ప్లకార్డులుగా పరిగణిస్తారని, ఈ విషయం కేటీఆర్, హరీష్ రావు, ఇతర సభ్యులకు తెలుసు అని శ్రీధర్ బాబు చెప్పారు. ఏ కలర్ డ్రెస్ వేసుకుని సభలోకి వచ్చినా ఆపమని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి నిరసనలు తెలపడానికి అన్ని అవకాశాలున్నాయన్నారు.

**నిబంధనల ప్రకారం అసెంబ్లీ నడుస్తుంది..**

సభా గౌరవాన్ని పెంచడంలో స్పీకర్, శాసనమండలి చైర్మన్ అన్ని నిర్ణయాలు తీసుకుంటారని, నిబంధనల ప్రకారం అసెంబ్లీ నడుస్తుందని శ్రీధర్ బాబు చెప్పారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్లకార్డులు అనుమతించకపోతే పక్కన పెట్టి మర్యాదపూర్వకంగా సభకు వెళ్లామన్నారు. మహిళా శాసనసభ్యురాళ్లకు ఇబ్బంది జరిగిందని తెలియగానే సీఎం పోలీసు అధికారులతో సమీక్ష జరిపారని, మహిళా శాసనసభ్యుల విషయంలో ఎక్కడైనా తప్పు జరిగితే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. తమ నాయకురాలే స్వయంగా మహిళ అని, మహిళలను గౌరవిస్తామని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సవరించుకుంటామని తెలిపారు. మహిళా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సభలోకి అనుమతి ఇచ్చామని, వాళ్లను అడ్డుకోలేదని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.అవిశ్వాస తీర్మానం పెడతామని కేటీఆర్, హరీష్ రావులు బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ వీళ్ల బెదిరింపులకు భయపడదన్నారు. తాము ఎలాంటి డైవర్షన్ రాజకీయాలు చేయలేదని, స్పీకర్ గౌరవాన్ని కాపాడే బాధ్యత సభ్యులందరిపై ఉంటుందని శ్రీధర్ బాబు అన్నారు. స్పీకర్ వ్యవస్థను, శాసనవ్యవస్థను కించపరిచినప్పుడు సభ్యులందరూ బాధపడాలని, రూల్స్‌కు విరుద్ధంగా ప్రవర్తించి మమ్మల్ని క్షమాపణ అడుగుతారా? అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, విజయరమణారావు, రామచంద్రునాయక్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర

( మొదటి పేజీ తరవాయి )

రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. తెలంగాణలో కోటి ఓట్లు(33 శాతం) తొలగిస్తున్నప్పటికీ బీఆర్ఎస్ నోరెత్తకపోవడాన్ని తప్పుపట్టారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ ఏకమై మోదీ ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వారి(కమ్యూనిస్టుల) సహకారంతోనే హస్తం పార్టీ చేసిన పోరాటాల వల్ల మోదీ నల్లచట్టాలను వెనక్కు తీసుకున్నారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఇవాళ్టి ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. ఓట్ల తొలగింపుపై అంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎర్రజెండాను చూస్తే పేదోడికి ఒక నమ్మకం అని రేవంత్ రెడ్డి అన్నారు. దేశానికి మోదీ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి అని అన్నారు. ఆయన ఓటమే కమ్యూనిస్టుల గెలుపు అని వ్యాఖ్యానించారు. కమ్యూనిస్టులు లేవనెత్తే సహేతుకమైన సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. సారంపల్లి మల్లారెడ్డి పేరు రైతులకు సంబంధించిన ఏదైనా సంస్థకు పెడతామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల తీరు అమానుషం

- **గొంతు పట్టి నెట్టేయడం, చీరలు లాగడం, జుట్టు పట్టి ఈడ్చుకెళ్లడం దారుణం**
- **టీఆర్ఎస్ చీఫ్ కవిత తీవ్ర ఆగ్రహం.**

హైదరాబాద్: మహా. తెలంగాణ శాసనసభ ప్రాంగణం వద్ద మహిళా శాసన సభ్యుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత అమానుషంగా, దుర్మార్గంగా ఉందని మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులనే పోలీసులు గౌరవించకుండా వ్యవహరించారని ఆమె ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కవిత సామాజిక మాధ్యమ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ సాక్షిగా ప్రశ్నించేందుకు వచ్చిన మాజీ మంత్రులు, సీనియర్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి తదితరులను పోలీసులు అడ్డుకునే క్రమంలో హద్దులు మీరి ప్రవర్తించారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు అనే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోకుండా మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా వ్యవహరించారని విమర్శించారు. మహిళా ఎమ్మెల్యేల గొంతు పట్టి నెట్టేయడం, చీరలు లాగడం, జుట్టు పట్టి ఈడ్చుకెళ్లడం, బూటు కాళ్లతో తొక్కి హింసించడం వంటి చర్యలకు పోలీసులు పాల్పడ్డారని కవిత ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన ప్రజాప్రతినిధులతో ఇలాంటి రీతిలో వ్యవహరించడం అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. మహిళా శాసన సభ్యుల పట్ల పోలీసుల వ్యవహారశైలిపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు.



**చెన్నై: మహా :** రాజకీయ ప్రయోజనాల కోసం మహిళలను కించపరిచేలా, అసభ్యకరంగా వ్యాఖ్యలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో ప్రత్యర్థులపై తీవ్ర విమర్శలు చేసుకోవడం సహజమేనని.. అయితే భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం మాత్రం ఆమోదయోగ్యం కాదని తేల్చిచెప్పారు. నటి త్రిషను ఉద్దేశించి ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో శాసనసభలో సీఎం విజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

మహిళల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని విజయ్ పేర్కొన్నారు. తన సినీ ప్రయాణం నుంచి రాజకీయ జీవితంలో ముఖ్యమంత్రి స్థాయికి చేరుకునే వరకు మహిళలు తన జీవితంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఇంట్లో తల్లులు, సోదరీమణులను ఏ విధంగా గౌరవిస్తామో.. సమాజంలోనూ మహిళల పట్ల అదే గౌరవభావాన్ని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఇటీవల తమిళనాడు రాజకీయాల్లో ద్వంద్వార్థాలు, అశ్లీల పదజాలంతో కూడిన వ్యాఖ్యలు పెరుగుతున్నాయన్న ఆందోళనను సీఎం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ఎంతటి తీవ్ర విమర్శలైనా చేసుకోవచ్చని, కానీ మహిళలను అవమానించే హద్దు దాటిన భాషను మాత్రం అనుమతించబోమని స్పష్టం చేశారు. మహిళలను కించపరిచేలా ఎవరైనా మాట్లాడితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని హెచ్చరించారు.

**జయలలిత ఘటనను ప్రస్తావించిన సీఎం**

గతంలో ఇదే తమిళనాడు శాసనసభలో మాజీ ముఖ్యమంత్రి జయలలిత అవమానానికి గురైన ఘటనను విజయ్ ప్రస్తావించారు. మహిళా ప్రజాప్రతినిధుల పట్ల గౌరవం, శాసనసభలో వారి భద్రత, గౌరవం వంటి అంశాలను రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యల సారాంశంగా ఉంది.మహిళలను కించపరిచే వ్యాఖ్యలను రాజకీయ ఆయుధంగా ఉపయోగించుకోవడం సమాజానికి తప్పుడు సంకేతాన్ని ఇస్తుందని విజయ్ అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు, ఘర్షణాత్మక విమర్శలు ఉన్నప్పటికీ వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలకు మాత్రం హద్దులు ఉండాలని స్పష్టం చేశారు.ఉదయనిధి వ్యాఖ్యలపై కొనసాగుతున్న వివాదంకావేరీ నిరసన సభలో ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు నటి త్రిషను ఉద్దేశించినవేనంటూ వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. అయితే ఉదయనిధి ఎక్కడా త్రిష పేరును ప్రస్తావించలేదని డీఎంకే వర్గాలు చెబుతున్నాయి. రాజకీయంగా లబ్ధి పొందేందుకే ఆయన వ్యాఖ్యలను ఎడిట్ చేసి, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆ పార్టీ వర్గాలు ఆరోపించాయి.

మరోవైపు శాసనసభ సమావేశాల అనంతరం ఉదయనిధి స్టాలిన్ మీడియాతో మాట్లాడుతూ సీఎం విజయ్‌పై విమర్శలు చేశారు. డీఎంకేపై ఎలాంటి ఆధారాలు లేకుండా సీఎం ఆరోపణలు చేశారని అన్నారు. అసెంబ్లీలో సీఎం చేసిన ఆరోపణలకు సమాధానం ఇచ్చేందుకు ప్రతిపక్షానికి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.కేవలం ఆరోపణలు చేయడం సరిపోదని.. వాటిని నిరూపించే బాధ్యత కూడా ప్రభుత్వంపైనే ఉంటుందని ఉదయనిధి స్టాలిన్ పేర్కొన్నారు. దీంతో మహిళలపై అనుచిత వ్యాఖ్యల అంశం కాస్తా అధికార పక్షం, ప్రతిపక్షం మధ్య రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలకు దారితీసింది.

# స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలకు నిరసన

**కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం.. తాతా మధుపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్**

**కారేపల్లి,మహ:** రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, ఇందుకు మాజీ సీఎం కేసీఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా తోటకూరి రాంబాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాజ్యాంగబద్ధమైన, గౌరవప్రదమైన శాసనసభ స్పీకర్‌ను దూషించిన ఎమ్మెల్సీ తాతా మధును పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన రాజ్యాంగ పదవుల పట్ల గౌరవం పాటించాలని సూచించారు.బీఆర్ఎస్ నాయకులు తమ వైఖరిని మార్చుకోకపోతే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు.అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తాతా మధుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి

- **రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా**



**మంచిర్యాల, మహా:** మంచిర్యాల జిల్లాలో చేపట్టిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాకలెక్టర్ సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి ఎ.ఈ.ఆర్.ఓ.లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్2026 లో భాగంగా జిల్లాలో 1 లక్షా 70 వేల మ్యాపింగ్ కాని, అనమోలీస్ ఓటర్లకు సంబంధిత నోటీసులు అందజేసినట్లు చెప్పారు.ఇలా విడుదల జేసిన 1 లక్షా 10 వేల నోటీసులు పంపిణీ చేసి, మిగిలిన 60 వేల నోటీసులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 3 ఈ.ఆర్.ఓ. లు, 18 ఎ.ఈ.ఆర్.ఓ.లు, అదనంగా కేటాయించబడిన 18 ఎ.ఈ.ఆర్.ఓ.లు ఎస్ ఐ ఆర్ సంబంధిత క్లెయిమ్స్, అబ్జెక్షన్ ప్రక్రియపై పని చేస్తున్నారని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని, నోటీసులు జారీ అయిన ప్రతి ఒక్కరు సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన 11 డాక్యుమెంట్లలో నుంచి మాత్రమే సంబంధిత ఓటర్లు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు నోటీసుల జారీ, సంబంధిత డాక్యుమెంట్ల సమర్పణ తదితర అంశాలపై మరొకసారి శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నో మ్యాపింగ్, అనమోలీస్, ఎ.ఎస్.డి. జాబితాను సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్లకు అందించాలని, బూత్ స్థాయి అధికారులు నోటీసులు జారీ అయిన ఓటర్లు సమర్పించాల్సిన డాక్యుమెంట్లపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ కూడా ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అంతకుముందు జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల సింగరేణి అతిథి గృహానికి చేరుకున్న విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం నస్పూర్ లో గల 250, 251, 252, 253 పోలింగ్ కేంద్రాలను సందర్శించి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోలేరు

- **హైకోర్టు కీలక ఆదేశాలు.**
- **మహిళా ఎమ్మెల్యేలపై దురుసు ప్రవర్తనపై సీరియస్.**
- **సభలో సభ్యులు తప్పు చేస్తే స్పీకరే చర్యలు తీసుకోవాలి: తెలంగాణ హైకోర్టు**

**హైదరాబాద్: మహా :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజు అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద చోటుచేసుకున్న ఉద్రిక్తతలు, పోలీసుల తీరుపై వివాదం ముదిరిన నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు జోక్యం చేసుకుంది. శాసనసభ, శాసనమండలి సమావేశాలకు హాజరయ్యే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ప్రజాప్రతినిధులు తమ విధులకు హాజరవుతున్న సమయంలో పోలీసుల జోక్యం సరికాదని తేల్చిచెప్పింది.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అత్యవసరంగా హైకోర్టును ఆశ్రయించడంతో ఈ పిటిషన్‌పై ధర్మాసనం విచారణ చేపట్టింది. అసెంబ్లీ, మండలి సమావేశాలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకోరాదని కోర్టు స్పష్టం చేసినట్లు సమాచారం. శాసనసభ్యులు సభకు హాజరయ్యే హక్కును పోలీసులు తమ చర్యల ద్వారా నిరోధించకూడదని పేర్కొంది.

సభలో సభ్యులు ఏదైనా నిబంధన ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు మాత్రమే ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. శాసనసభ్యులపై పోలీసులు స్వయంగా చర్యలు తీసుకునే అధికారం లేదని పేర్కొన్నట్లు సమాచారం. సభా వ్యవహారాలు, సభ్యుల ప్రవర్తనకు సంబంధించిన అంశాల్లో శాసనసభా నియమాలు, స్పీకర్ అధికారాలే కీలకమని ధర్మాసనం స్పష్టం చేసింది.

అసెంబ్లీ సమావేశాల తొలిరోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వచ్చిన సమయంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. నినాదాలతో కూడిన టీషర్టులతో అసెంబ్లీ ప్రాంగణంలోకి వెళ్లేందుకు పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు.

**మహిళా ఎమ్మెల్యేలపై ఘటనపై తీవ్ర ఆగ్రహం**

నిరసనల సందర్భంగా మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారన్న ఆరోపణలను హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. మహిళా ప్రజాప్రతినిధులపై దాడి లేదా అనుచితంగా ప్రవర్తించిన పోలీసు సిబ్బందిని గుర్తించాలని ఆదేశించింది. బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించినట్లు సమాచారం.

మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల ప్రవర్తనకు సంబంధించిన అంశంపై ప్రభుత్వం పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. ఘటనకు సంబంధించిన వివరాలను కోర్టు ముందుంచాలని ప్రభుత్వ తరపు న్యాయవాదికి నోటీసులు జారీ చేసింది.

ప్రజాప్రతినిధుల విధులకు ఆటంకం కలిగించే విధంగా పోలీసులు వ్యవహరించకూడదని కోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో అసెంబ్లీ పరిసరాల్లో జరిగిన పరిణామాలపై రాజకీయంగా మరింత చర్చ మొదలైంది. సభకు వెళ్లే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల విషయంలో పోలీసుల పాత్ర, శాసనసభ స్పీకర్ అధికారాలపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఇరువైపుల వాదనలు విన్న అనంతరం ఈ కేసు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. అప్పటిలోగా ప్రభుత్వం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది.అసెంబ్లీ సమావేశాల తొలిరోజే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పోలీసుల మధ్య చోటుచేసుకున్న వివాదం రాజకీయ దుమారం రేపగా.. తాజాగా హైకోర్టు జోక్యంతో వ్యవహారం న్యాయస్థానం పరిధిలోకి వెళ్లింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సభకు హాజరుకాకుండా పోలీసులు అడ్డుకోవడంపై కోర్టు స్పష్టమైన వైఖరి వ్యక్తం చేయడం, మహిళా ఎమ్మెల్యేలపై దురుసు ప్రవర్తనకు పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడం ఈ కేసులో కీలక పరిణామంగా మారింది.



# అక్టోబర్ 7 వరకు సర్

- **క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు గడువు పొడిగింపు**
- **నవంబర్ 5లోపు దరఖాస్తుల పరిష్కారం.**
- **ఎన్నికల సంఘం ప్రకటన**



**హైదరాబాద్: మహా. :** తెలంగాణలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియకు సంబంధించి భారత ఎన్నికల సంఘం మరోసారి గడువులను సవరించింది. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు మరింత సమయం కల్పించడంతో పాటు తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీని కూడా పొడిగించింది. తాజా నిర్ణయం ప్రకారం క్లెయిమ్‌లు, అభ్యంతరాలు దాఖలు చేసేందుకు అక్టోబర్ 7 వరకు అవకాశం కల్పించారు. వాటి పరిశీలన, నోటీసుల జారీ, విచారణ, పరిష్కార ప్రక్రియను నవంబర్ 5లోపు పూర్తి చేయనున్నారు. అనంతరం నవంబర్ 9న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు.ఇది తెలంగాణలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియకు సంబంధించి మూడోసారి గడువు పొడిగింపు. గతంలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు సెప్టెంబర్ 16 వరకు గడువు ఉండగా.. తాజాగా దానిని అక్టోబర్ 7 వరకు పొడిగించారు. అదేవిధంగా వాటి పరిష్కారానికి గతంలో అక్టోబర్ 15 వరకు ఉన్న గడువును నవంబర్ 5 వరకు పెంచారు. దీంతో తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ అక్టోబర్ 19 నుంచి నవంబర్ 9కు మారింది.

**మూడోసారి షెడ్యూల్ పొడిగింపు**

తెలంగాణలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియ జూన్ 25న ప్రారంభమైంది. ప్రక్రియలో భాగంగా ఇంటింటి ఓటర్ల వివరాల సేకరణ, పాత ఓటర్ల జాబితాలతో వివరాల అనుసంధానం, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఓటర్ల సమాచార పరిశీలన వంటి కార్యక్రమాలు చేపట్టారు. వివిధ దశల్లో ఎదురైన పరిపాలనా, సాంకేతిక అంశాల నేపథ్యంలో గతంలోనూ కొన్ని గడువులను సవరించారు.

తాజా నిర్ణయంతో క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలు దశకు మరోసారి అదనపు సమయం లభించింది. దీంతో ఓటర్ల జాబితాలో పేరు లేని అర్హులు, తమ వివరాల్లో తప్పులు ఉన్నవారు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు చేయించుకోవాల్సిన వారు తమ దరఖాస్తులను సమర్పించేందుకు అవకాశం ఏర్పడింది.

**ఓటర్లకు మరో అవకాశం**

ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడంతో.. ప్రతి ఓటరూ తమ పేరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. పేరు ఉన్నప్పటికీ వివరాల్లో తప్పులు ఉంటే వాటిని సరిచేయించుకోవచ్చు. అర్హత ఉన్నప్పటికీ పేరు నమోదు కాకపోతే నిర్ణయించిన విధానంలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది.అదేవిధంగా ఓటర్ల జాబితాలో అనర్హుల పేర్లు నమోదైనట్లు భావించినా, ఒకే వ్యక్తి పేరుతో బహుళ నమోదులు ఉన్నట్లు గుర్తించినా లేదా ఇతర అభ్యంతరాలు ఉన్నా నిబంధనల ప్రకారం అభ్యంతరాలు దాఖలు చేయవచ్చు. అందువల్ల గడువు ముగిసే వరకు వేచి ఉండకుండా తమ వివరాలను ముందుగానే పరిశీలించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**వివరాల పరిశీలనకు ప్రత్యేక ప్రక్రియ**

ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఓటర్ల ప్రస్తుత వివరాలను గతంలో ఉన్న ఓటర్ల జాబితాలతో సరిపోల్చి పరిశీలిస్తున్నారు. వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న సందర్భాల్లో సంబంధిత ఓటర్ల నుంచి వివరణలు, ఆధారాలు కోరే ప్రక్రియ కొనసాగుతోంది. అవసరమైన చోట నోటీసులు జారీ చేసి విచారణ నిర్వహిస్తున్నారు.పెద్ద సంఖ్యలో నమోదులను పరిశీలించాల్సి ఉండటం, అభ్యంతరాలు మరియు క్లెయిమ్‌లను నిబంధనల ప్రకారం పరిష్కరించాల్సి ఉండటంతో అధికారులు అదనపు సమయాన్ని వినియోగించుకోనున్నారు. ప్రతి దరఖాస్తును పరిశీలించిన తర్వాతే తుది ఓటర్ల జాబితాలో మార్పులు చేయనున్నారు.

**ప్రజల భాగస్వామ్యం కీలకం**

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ప్రతి పౌరుడి భాగస్వామ్యం కీలకమని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అర్హత ఉన్న ప్రతి వ్యక్తి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను గుర్తించడం ఈ ప్రక్రియలో ప్రధాన లక్ష్యంగా ఉంది.

రాజకీయ పార్టీలు కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఎన్నికల సంఘం సూచించింది. పోలింగ్ కేంద్రాల స్థాయిలో పార్టీలు తమ ప్రతినిధులను అందుబాటులో ఉంచి ఓటర్ల జాబితాను పరిశీలించడంతో పాటు అర్హులైన ఓటర్ల పేర్లు నమోదు అయ్యేలా సహకరించాలని కోరింది.

**అక్టోబర్ 7 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు**

తాజా షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 7 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అనంతరం వాటిపై అవసరమైన నోటీసులు, విచారణ, ధ్రువీకరణ, పరిష్కార ప్రక్రియను నవంబర్ 5లోపు పూర్తి చేయనున్నారు.ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం నవంబర్ 9న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. దీంతో ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు లేదా సవరణలు కోరుతున్న వారికి మరో కీలక అవకాశం లభించినట్లయింది.

**తుది జాబితాపై స్పష్టత**

అర్హత ఉన్నప్పటికీ ఓటర్ల జాబితాలో పేరు లేని వారు, తమ పేరు లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నవారు, జాబితాలోని నమోదులపై అభ్యంతరాలు ఉన్నవారు ఈ గడువును సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు.తాజా షెడ్యూల్‌తో తెలంగాణలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియకు మరింత సమయం లభించింది. అక్టోబర్ 7 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు.. నవంబర్ 5లోపు వాటి పరిష్కారం.. నవంబర్ 9న తుది ఓటర్ల జాబితా ప్రచురితం కానుంది. దీంతో రాష్ట్రంలోని ఓటర్లు తమ పేర్లు, వివరాలను మరోసారి పరిశీలించుకుని అవసరమైన సవరణలు, దరఖాస్తులు, అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా సమర్పించుకోవాల్సిన అవసరం ఉంది.



# కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారు

- **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
- **నీళ్ళ విషయంలో కేసీఆర్ కు నాలెడ్జ్ లేదు**

**హైదరాబాద్, మహా :** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారని సెటైర్లు గుప్పించారు. కూలిపోయిన కాళేశ్వరం దగ్గరకు సిగ్గు లేకుండా ఎలా పోతారు.? అని ప్రశ్నించారు. సోమవారం అసెంబ్లీ మీడియా హాల్లో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు. నీళ్ల సమస్యకు రెండే కారణాలు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్, ఎల్‌నినో రెండు కారణాలతోనే నీళ్ల సమస్యలు వచ్చాయని పేర్కొన్నారు. నీళ్ల విషయంలో కేసీఆర్‌కి నాలెడ్జ్ లేదని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. కేసీఆర్ ఇంట్లో పడుకుంటే బెటర్ అని హితవు పలికారు. అసభ్య వ్యాఖ్యల విషయంలో కేసీఆర్‌దే తప్పు అని చెప్పారు. కేసీఆర్ అనుచితంగా మాట్లాడినప్పుడు హీరోలాగా ఫీల్ అయ్యారని వ్యంగ్యంగా మాట్లాడారు. కేసీఆర్ మాట్లాడిన భాషను ఆయనపై ఉపయోగిస్తే నానా యాగీ ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్ తప్పులు చేశారని విమర్శించారు. ఇరిగేషన్ శాఖను నాశనం చేసింది కేసీఆరే అని విమర్శించారు. లక్ష కోట్ల రూపాయలు పెట్టి కాళేశ్వరం కట్టారని అన్నారు. ఈ ప్రాజెక్టు సరిగా కడితే ఈ సమస్య ఉండకపోయేది కదా అని నిలదీశారు. బీజేపీకి సరెండర్ అయితే తామేం చేస్తామని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయడానికి అడ్డుకుంది ఎవరు? అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

# నందూస్ వరల్డ్ యూట్యూబర్ నందన అరెస్ట్

**ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగింత**

**హైదరాబాద్, మహా :** లండన్‌లో ఉద్యోగాలు, యూకే వీసా సేవలు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ యూట్యూబర్ రామ నందనను శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఆమెపై ఇప్పటికే లుక్‌అవుట్ సర్క్యులర్ ఉండటంతో విమానాశ్రయంలో కదలికలను గుర్తించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు పోలీసులకు సమాచారం అందించినట్లు తాజా నివేదికలు వెల్లడించాయి. అనంతరం ఆమెను తదుపరి విచారణ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించే ప్రక్రియ చేపట్టారు. 'నందూస్ వరల్డ్' పేరుతో యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తూ గుర్తింపు పొందిన రామ నందన, ఆమె భర్త జగర్లమూడి మధుకర్‌పై విదేశీ ఉద్యోగాలు, యూకే వీసా రెన్యూవల్, ఉద్యోగ నియామకానికి అవసరమైన సర్టిఫికెట్ ఆఫ్ స్పాన్సర్‌షిప్ ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకున్నారన్న ఆరోపణలపై కేసు నమోదైంది. ఈ కేసులో మధుకర్, రామ నందనతో పాటు మధుకర్ తండ్రి మోహన్‌రావు పేర్లు కూడా నమోదైనట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. పోలీసుల వివరాల ప్రకారం, లండన్‌లో మంచి వేతనాలతో ఉద్యోగాలు ఇప్పిస్తామని, వీసా సంబంధిత సేవలు అందిస్తామని నమ్మించి పలువురి నుంచి భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నారన్నది ప్రధాన ఆరోపణ. ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో ఒక ఫిర్యాదుదారు తాను వీసా రెన్యూవల్, ఉద్యోగం, సర్టిఫికెట్ ఆఫ్ స్పాన్సర్‌షిప్ కోసం విడతలవారీగా రూ.15 లక్షలు చెల్లించినట్లు ఆరోపించారు. తనకు ఇచ్చిన సర్టిఫికెట్ ఆఫ్ స్పాన్సర్‌షిప్ నకిలీదని తేలిందని, అనంతరం డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా కొంత మొత్తమే తిరిగి ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంపై కేసు నమోదైన అనంతరం నందన, మధుకర్‌లకు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేసినట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. విదేశాల్లో ఉన్న ఈ దంపతులపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తుండగా.. తాజాగా నందన భారత్‌కు తిరిగి రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

# డీఆర్‌వో మర్రి శ్రీదేవి ఘటనపై విచారణ జరపాలి : రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షుడు చందు జనార్దన్

**విజయవాడ, మహా:** ఏలూరు జిల్లా డీఆర్‌వో మర్రి శ్రీదేవి పట్ల జరిగిన అనుచిత వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణజరిపి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షుడు చందు జనార్దన్ డిమాండ్ చేశారు. బాధ్యతలు నిర్వర్తించే అధికారులకు గౌరవప్రదమైన వాతావరణం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాపు, తెలగ, బలిజ, ఒంటరి, తూర్పు కాపు, మున్నూరుకాపు వర్గాలకు చెందిన ఉద్యోగులు ఎలాంటి వేధింపులు, ఒత్తిళ్లు లేకుండా విధులు నిర్వర్తించే పరిస్థితులు ఉండాలన్నారు. ఏలూరు జిల్లా డీఆర్‌వో మర్రి శ్రీదేవి పట్ల ఓ ఉన్నతాధికారి దురుసుగా ప్రవర్తించి, దుర్భాషలాడినట్లు ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ ఘటన నేపథ్యంలో మర్రి శ్రీదేవి సెలవుపై వెళ్లడం విచారకరమని, రాష్ట్ర కాపు జేఏసీ ఈ వ్యవహారాన్ని తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. మహిళా అధికారుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఘటనలను ప్రభుత్వం ఉపేక్షించరాదన్నారు.ముఖ్యమంత్రి



రాష్ట్ర కాపు జే ఏ సీ అధ్యక్షులు చందు జనార్ధన్

చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకుని ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, డీఆర్‌వో మర్రి శ్రీదేవి ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చందు జనార్దన్ తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- **టీడీపీ నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం.**
- **కూటమిలో సఖ్యతగా ఉండాలి.**
- **నేతల మధ్య గ్యాప్‌లు ఉండకూడదు.**
- **ప్రతి నియోజకవర్గంలో 25 ప్రాధాన్యతాంశాలు.**
- **ఎమ్మెల్యేలకు చంద్రబాబు టార్గెట్లు.**



**అమరావతి, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికలను ఏమాత్రం తేలిగ్గా తీసుకోవద్దని స్పష్టం చేశారు. కూటమి పార్టీల మధ్య సమన్వయం, సఖ్యత అత్యంత కీలకమని.. పార్టీలోని నేతల మధ్య ఎలాంటి గ్యాప్‌లు లేకుండా కలిసి పనిచేయాలని సూచించారు.టీడీపీ లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై చంద్రబాబు ప్రత్యేకంగా చర్చించారు. రానున్న ఎన్నికల్లో గెలుపు సాధించడంపైనే తన ధ్యాస, ఆలోచన అంతా ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూలత ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ఈ సానుకూలత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల రూపంలో ప్రతిఫలించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వచ్చే స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై ముందుగానే దృష్టి సారించాలని చంద్రబాబు సూచించారు. ఆయా స్థానాలకు సమర్థవంతమైన మహిళా నేతలను ముందుగానే గుర్తించాలని పార్టీ నాయకత్వానికి దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల ఎంపికలో సామర్థ్యం, ప్రజల్లో ఉన్న ఆదరణ, పార్టీతో అనుబంధం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

**2029లో మరింత మెరుగైన ఫలితాలు**

2029 అసెంబ్లీ ఎన్నికల్లో 2024 ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇందులో ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, ప్రజలకు చేరువగా ఉండటం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఎన్నికల విజయానికి ఇప్పటి నుంచే పునాది వేయాలని నేతలకు సూచించారు.

పరిపాలనతో పాటు పార్టీ వ్యవహారాలకు కూడా ప్రతిరోజూ సమయం కేటాయిస్తున్నానని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, పార్టీ బలోపేతం రెండింటినీ సమాంతరంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న సానుకూలతను నిలబెట్టుకోవడంతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని సూచించారు.

**ఎమ్మెల్యేలకు 25 అంశాల టార్గెట్**

రాష్ట్రంలో ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను పూర్తి చేస్తూ అభివృద్ధి పనులను వేగంగా చేపడుతున్నామని చంద్రబాబు చెప్పారు. స్పష్టమైన టార్గెట్లు పెట్టుకుని పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. ఇదే విధంగా ఎమ్మెల్యేలు కూడా తమ నియోజకవర్గాల్లో స్పష్టమైన లక్ష్యాలతో పనిచేయాలని సూచించారు.

ప్రతి నియోజకవర్గంలో 25 ప్రాధాన్యతాంశాలను గుర్తించాలని ఎమ్మెల్యేలకు చంద్రబాబు సూచించారు. స్థానిక అవసరాలు, అభివృద్ధి లోటుపాట్లు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి వాటికి ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ఈ అంశాల ఆధారంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తే ప్రజల్లో ఎమ్మెల్యేలకు గుర్తింపు, గౌరవం లభిస్తుందని అన్నారు.ప్రజలకు కనిపించేలా, వారికి నేరుగా ఉపయోగపడేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని చంద్రబాబు సూచించారు. నియోజకవర్గానికి అవసరమైన అంశాలను గుర్తించి వాటిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. అభివృద్ధి పనుల ఫలితాలు ప్రజలకు అందితేనే ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం మరింత బలపడుతుందని స్పష్టం చేశారు.

**మూడు నెలలకోసారి లీడర్‌షిప్ సమావేశం**

టీడీపీ లీడర్‌షిప్ కాంక్లేవ్ తరహా సమావేశాలను ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాలని చంద్రబాబు నిర్ణయించారు. ప్రభుత్వం, పార్టీ పనితీరును సమీక్షించడంతో పాటు క్షేత్రస్థాయిలో నేతలు అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను ఇతర నియోజకవర్గాలకు పరిచయం చేయాలని సూచించారు.

ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను తదుపరి లీడర్‌షిప్ సమావేశంలో ప్రదర్శించాలని చంద్రబాబు సూచించారు. ఒక నియోజకవర్గంలో విజయవంతంగా అమలవుతున్న విధానాలను ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేసేలా పరస్పర అనుభవాలను పంచుకోవాలని చెప్పారు.

### నడిపిన సభలోనే.. నిలిచిన పేరు

# శాసనసభకు శ్రీపాద గౌరవం

**సెంట్రల్ హాల్‌కు మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు**

కొన్ని పేర్లు చరిత్రలో నిలిచిపోతాయి.. మరికొన్ని పేర్లే చరిత్రకు గౌరవం తెస్తాయి. మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు అలాంటి అరుదైన ప్రజానాయకుడు. ప్రజల కష్టాలను తనవిగా భావించి శాసనసభలో గళమెత్తిన ఆయన.. సభా నిబంధనలను ఆయుధంగా, ప్రజాస్వామ్యాన్ని బాధ్యతగా భావించి స్పీకర్ పదవికి ప్రత్యేక గౌరవం తెచ్చారు. ఒకప్పుడు తన నిష్పాక్షిక నిర్ణయాలతో సభను నడిపించిన ఆ నాయకుడి పేరు ఇప్పుడు అదే శాసనసభలోని నూతన సెంట్రల్ హాల్‌కు పెట్టడం ఆయన ప్రజా జీవితానికి లభించిన చారిత్రక గౌరవంగా నిలిచింది.

ఇది ఒక హాల్‌కు పేరు పెట్టిన కార్యక్రమం మాత్రమే కాదు.. ప్రజల కోసం పలికిన గొంతుకు, ప్రజాస్వామ్య విలువలను కాపాడిన వ్యక్తిత్వానికి, శాసనసభా సంప్రదాయాలను గౌరవించిన నాయకత్వానికి లభించిన శాశ్వత గుర్తింపు. ఒకప్పుడు స్పీకర్ కుర్చీలో కూర్చొని సభను నడిపించిన శ్రీపాదరావు.. ఇప్పుడు అదే సభలోని సెంట్రల్ హాల్ ద్వారా ప్రతి రోజూ గుర్తుకు రానున్నారు.

**ప్రజల మధ్య పుట్టిన ప్రజా నాయకత్వం**

1937 నవంబర్ 6న దుద్దిళ్ల రాధాకృష్ణయ్య, కమలాభాయి దంపతులకు జన్మించిన శ్రీపాదరావు బి.ఎస్సీ, ఎల్.ఎల్.బి విద్యను అభ్యసించారు. స్వగ్రామం ధన్వాడ నుంచే ప్రజాసేవకు శ్రీకారం చుట్టారు. వరుసగా మూడుసార్లు ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ ప్రజల నమ్మకాన్ని పొందారు. గ్రామస్థాయి నుంచి ప్రారంభమైన ఆయన ప్రజా ప్రస్థానం.. మంథని భూతనఖా బ్యాంక్ చైర్మన్, మహాదేవ్‌పూర్ సమితి ఉపాధ్యక్షుడి వరకు సాగింది. ప్రజల మధ్య పని చేసిన అనుభవం.. వారి కష్టాలను దగ్గరగా చూసిన అనుభూతి.. తర్వాతి రాజకీయ జీవితానికి బలమైన పునాదిగా మారాయి.

**మంథని నుంచి శాసనసభకు..**

1983లో తొలిసారి మంథని అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన శ్రీపాదరావు.. 1984, 1989 ఎన్నికల్లోనూ వరుస విజయాలు సాధించారు. కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ విప్‌గా, రీజినల్ టొబాకో బోర్డు సభ్యుడిగా, పలు శాసనసభా కమిటీల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు.ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తన నియోజకవర్గ సమస్యలతో పాటు ఉత్తర తెలంగాణ ప్రాంత ప్రజల ఇబ్బందులను శాసనసభలో ప్రస్తావించారు. పదవులు ఆయన రాజకీయ జీవితాన్ని పరిచయం చేస్తే.. ప్రజల కోసం ఆయన పలికిన మాటలు ఆయన వ్యక్తిత్వాన్ని పరిచయం చేస్తాయి.

**స్పీకర్ కుర్చీకి కొత్త గౌరవం..**

1991 ఆగస్టు 19న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా శ్రీపాదరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1995 జనవరి 11 వరకు ఆ పదవిలో కొనసాగారు. స్పీకర్ కుర్చీని ఆయన అధికారానికి ప్రతీకగా చూడలేదు. అది ప్రజాస్వామ్యానికి అప్పగించిన బాధ్యతగా భావించారు. సభా నిబంధనలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన ఆయన రూల్‌బుక్‌ను తన నిర్ణయాలకు ప్రాతిపదికగా చేసుకున్నారు.

అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా సభా నియమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్, రూలింగ్స్ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు శాసనసభా వ్యవహారాల్లో ప్రత్యేక ముద్ర వేశాయి. ప్రతిపక్ష సభ్యుల హక్కులను గౌరవిస్తూ.. సభా గౌరవాన్ని కాపాడుతూ వ్యవహరించిన నిష్పాక్షిక స్పీకర్‌గా ఆయన పేరు నిలిచిపోయింది.

**ప్రజల గుండె చప్పుడు..**

**శ్రీపాద వాణి**

శ్రీపాదరావు శాసనసభలో మాట్లాడినప్పుడు ఆయన ముందున్నది రాజకీయ ప్రత్యర్థి కాదు.. ప్రజల సమస్య. గోదావరి పరివాహక ప్రాంత రైతుల సాగునీటి సమస్యలు, ఉత్తర తెలంగాణ కరువు పరిస్థితులు, దళిత-బహుజన, పేద వర్గాల ఆవేదన, నిరుద్యోగం, నక్సలైట్ సమస్య వంటి అనేక అంశాలను ఆయన సభ ముందుంచారు. ఆయన ప్రసంగాల్లో ఆవేశం ఉండేది.. కానీ ఆ ఆవేశానికి వెనుక అధ్యయనం ఉండేది. ప్రశ్నించడంలో పదును ఉండేది.. కానీ ఆ ప్రశ్న వెనుక ప్రజా ప్రయోజనం ఉండేది. అందుకే ఆయన ప్రసంగాలు కేవలం రాజకీయ ప్రసంగాలుగా కాకుండా.. ఆ కాలం ప్రజల జీవన సమస్యలకు అద్దం పట్టిన శాసనసభా దస్తావేజులుగా నిలిచాయి.

**అక్షర రూపంలో 'ప్రజల పక్షాన శ్రీపాద వాణి'**

శ్రీపాదరావు శాసనసభా ప్రసంగాలు ఇప్పుడు 'ప్రజల పక్షాన శ్రీపాద వాణి' పేరుతో గ్రంథరూపంలోకి వస్తున్నాయి. ఎమెస్కో ప్రచురణగా రూపొందుతున్న ఈ సంకలనం ఆయన శాసనసభా ఆలోచనలు, ప్రజా సమస్యలపై ఆయన దృక్పథం, సభా వ్యవహారాలపై ఆయనకున్న పట్టు వంటి అంశాలను భవిష్యత్ తరాలకు అందించనుంది. మైకు దొరికిన వెంటనే ఎంత గట్టిగా మాట్లాడామన్నది కాదు.. మాట వెనుక ఎంత విషయ పరిజ్ఞానం, ఎంత ప్రజా ప్రయోజనం ఉందన్నదే ముఖ్యమని ఆయన ప్రసంగాలు నేటి తరానికి చెబుతున్నాయి.



**అర్ధరాత్రి తలుపు తట్టినా..**

ప్రజా జీవితంలో ఎంతటి ఉన్నత పదవులు చేపట్టినా.. సామాన్యుడికి దూరం కాకపోవడం శ్రీపాదరావు ప్రత్యేకత. "అర్ధరాత్రి తలుపు కొట్టినా స్పందించే నాయకుడు" అన్న విశ్వాసం ఆయనకు ప్రజల్లో ఉండేది. మంథనితో ఆయనకున్న అనుబంధం కేవలం రాజకీయ సంబంధం కాదు.. ఆత్మీయ బంధం.

సతీమణి జయశ్రీ,నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలతో కూడిన కుటుంబంలో మంథనితో ఉన్న ఆత్మీయ బంధాన్ని చివరివరకు శ్రీపాదరావు వీడలేదు 1999 ఏప్రిల్ 13న 62 వ ఏట నక్సలైట్ల చేతిలో ఆయన హత్యకు గురయ్యారు. జీవితం అర్ధాంతరంగా ముగిసినా.. ప్రజలతో ఆయనకున్న అనుబంధం, ప్రజాస్వామ్యంపై ఆయనకున్న నిబద్ధత, శాసనసభలో ఆయన వేసిన ముద్ర మాత్రం కాలంతో చెరిగిపోలేదు.

**తండ్రి బాటలో తనయుడు..**

దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు చూపిన ప్రజాసేవా బాటలోనే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముందుకు సాగుతున్నారు. శ్రీధర్ బాబు ప్రస్తుతం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన పదవి మాత్రమే కాదు.. ప్రజల పట్ల నిబద్ధత, సౌమ్యమైన వ్యవహారశైలి, విషయ పరిజ్ఞానంతో కూడిన నాయకత్వాన్ని తన రాజకీయ ప్రస్థానంలో కొనసాగిస్తున్నారు.

శ్రీపాదరావు ప్రజల సమస్యలను శాసనసభలో బలంగా వినిపించినట్లే.. శ్రీధర్‌బాబు కూడా ప్రజా సమస్యలకు ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి, పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు. తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన శ్రీధర్‌బాబు.. 'తండ్రికి తగ్గ తనయుడు' అనే గుర్తింపును నిలబెట్టుకుంటున్నారు.

పేరు పెట్టింది హాల్‌కు..
నిలిచింది ఓ విలువ
ఇప్పుడు తెలంగాణ శాసనసభలోని నూతన సెంట్రల్ హాల్‌కు దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టడం ఆయన సేవలకు లభించిన అపూర్వ గౌరవం.
శాసనసభను నడిపించిన వ్యక్తి పేరు.. అదే శాసనసభలోని కీలక ప్రాంగణానికి చిరునామా కావడం అరుదైన సందర్భం.
ఇది కేవలం పేరు కాదు..
ప్రజల గొంతుకకు గౌరవం.
నిష్పాక్షికతకు గౌరవం.
శాసనసభా సంప్రదాయాలకు గౌరవం.
ప్రజాస్వామ్య విలువలకు గౌరవం.
ఒకప్పుడు స్పీకర్‌గా సభను నడిపించారు..
ఇప్పుడు అదే సభలో ఓ ప్రాంగణంగా నిలిచారు.
మాటలతో ప్రజల మనసుల్లో నిలిచిన శ్రీపాదరావు..
ఇప్పుడు తన పేరుతో శాసనసభలో శాశ్వతంగా నిలిచారు.
నడిపిన సభలోనే.. నిలిచిన పేరు
శాసనసభకు శ్రీపాద గౌరవం.



- గొట్టిముక్కుల బ్రహ్మాచారి
సీనియర్ జర్నలిస్టు
9441884389




# రణరంగంగా.. తెలంగాణ అసెంబ్లీ


తోపులాటలు.. బూతులు.. దాడులు
ఫిర్యాదులు..కన్నీళ్ళు
(మహా నెట్ వర్క్ ) తెలంగాణ అసెంబ్లీ సోమవారం రణరంగాన్ని తలపించింది.

బూతులు, తోపులాటలు, దాడులు, ఆవేశకావేశాలు, గాయాలు, విమర్శలు, ఫిర్యాదులతో దద్దరిల్లింది. విమర్శలు, ప్రతివిమర్శలు దాటి మంగళవారం పలువరు సభ్యులు సభ్యత్దం

కోల్పేయే స్థాయిలో సభా ప్రాంగణంలో దారుణ సంఘటనలు మునుపెన్నడూ జరగని రీతిలో చోటుచేసుకున్నాయి.












### మోదీ కార్యక్రమానికి భారీ క్రేజ్..

# గంటలోనే సీట్లన్నీ బుక్

- 42 వేల మందికి పైగా వెయిటింగ్ లిస్ట్.
- క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ ఎంట్రీ.
- వడోదరలో రూ.35 వేల కోట్లకుపైగా ప్రాజెక్టులు.



**వడోదర,మహా :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం గుజరాత్‌లోని వడోదరలో పాల్గొననున్న భారీ బహిరంగ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. తొలిసారిగా ప్రధానమంత్రి కార్యక్రమానికి ప్రజల ఉచిత భాగస్వామ్యాన్ని బుక్‌మైషో ద్వారా డిజిటల్ విధానంలో నమోదు చేసుకునే అవకాశం కల్పించగా.. రిజిస్ట్రేషన్లు ప్రారంభమైన గంటలోపే అందుబాటులో ఉన్న సీట్లన్నీ పూర్తిగా బుక్ అయ్యాయి. ఆ తర్వాత కూడా భారీ సంఖ్యలో ప్రజలు రిజిస్ట్రేషన్‌కు ప్రయత్నించడంతో 42 వేల మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో చేరారు.వడోదరలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రవేశం నుంచి సీటింగ్ వరకు మొత్తం ప్రక్రియను డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి వారి బుక్‌మైషో ఖాతాలో డిజిటల్ ఎంటికెట్ అందుతుంది. అందులో సురక్షితమైన లైవ్ క్యూఆర్ కోడ్ ఉంటుంది. వేదిక వద్ద ఆ కోడ్‌ను స్కాన్ చేసి ప్రవేశాన్ని ధ్రువీకరిస్తారు. రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్, ప్రవేశం, సీటింగ్ ప్రక్రియను సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించడం ద్వారా భారీ జనసందోహం మధ్య క్యూలు, రద్దీని తగ్గించేందుకు ఏర్పాట్లు చేశారు.

వడోదరలోని మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీ పావిలియన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారిక సమాచారం ప్రకారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో రూ.35 వేల కోట్లకుపైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, జాతికి అంకితం చేసే కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**వెస్ట్రన్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ కీలకం**

మోదీ పర్యటనలో ప్రధాన ఆకర్షణగా వెస్ట్రన్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ నిలవనుంది. మొత్తం 326 రూట్ కిలోమీటర్ల మేర విస్తరించిన మూడు కీలక విభాగాలను ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. ఈ మూడు విభాగాల అభివృద్ధికి రూ.20,700 కోట్లకుపైగా వ్యయం చేసినట్లు కేంద్రం తెలిపింది. న్యూ సానంద్ (ఉత్తర)మకర్పుర, న్యూ ఉంబర్‌గావ్‌న్యూ సఫాలే, న్యూ సఫాలేజేఎన్‌పీటీ విభాగాలు ఇందులో ఉన్నాయి.ఈ విభాగాలు అందుబాటులోకి రావడంతో జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ అథారిటీకి నేరుగా సరుకు రవాణా అనుసంధానం బలోపేతం కానుంది. పరిశ్రమల కేంద్రాలు, పోర్టుల మధ్య ఎగుమతి, దిగుమతి సరుకు రవాణా వేగవంతం కావడంతో పాటు రవాణా సమయం, లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గే అవకాశం ఉంది. ముంబై రైల్వే నెట్‌వర్క్‌పై ఉన్న సరుకు రవాణా ఒత్తిడిని తగ్గించడంలోనూ ఈ కారిడార్ కీలక పాత్ర పోషించనుంది.కొత్తగా అభివృద్ధి చేసిన ఫ్రైట్ కారిడార్ మార్గాల్లో న్యూ సానంద్ (నార్త్), న్యూ మకర్పుర, న్యూ ఉంబర్‌గావ్, న్యూ జేఎన్‌పీటీ నుంచి సరుకు రైళ్ల సేవలను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. దీంతో పశ్చిమ భారత పారిశ్రామిక ప్రాంతాలు, పోర్టుల మధ్య సరుకు రవాణా వ్యవస్థ మరింత సమర్థంగా మారనుంది.

**కొత్త రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన**

ఫ్రైట్ కారిడార్‌తో పాటు గుజరాత్, మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో రైల్వే అనుసంధానాన్ని మెరుగుపరిచే పలు ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ప్రయాణికుల రాకపోకలు, సరుకు రవాణా సామర్థ్యాన్ని పెంచడం, రైల్వే మార్గాల్లో రద్దీని తగ్గించడం ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యంగా ఉంది.

వడోదర పర్యటనలో భాగంగా కొత్త రైల్వే సేవలను కూడా ప్రారంభించనున్నారు. అలాగే చోటా ఉడేపూర్‌ధార్ ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి చేసిన జోబట్‌టాండా రోడ్ కొత్త రైల్వే లైన్‌ను జాతికి అంకితం చేయనున్నారు. ఈ మార్గం అలీరాజ్‌పూర్ వంటి మారుమూల, గిరిజన ప్రాంతాలను జాతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించనుంది.

**హైవేలపైనా భారీ పెట్టుబడులు**

రైల్వే రంగంతో పాటు జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులకు కూడా ఈ పర్యటనలో ప్రాధాన్యం లభించనుంది. సుమారు రూ.1,780 కోట్ల విలువైన మూడు హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నట్లు కేంద్రం వెల్లడించింది. వీటిలో ఎన్‌హెచ్ 48లో కామ్రేజ్‌చల్థాన్ మార్గాన్ని ఆరు లేన్లుగా విస్తరించడం, వడోదరసూరత్ మార్గంలో నదులపై అదనపు వంతెనల నిర్మాణం, ఎన్ హెచ్ 53లో కీలక జంక్షన్ల వద్ద గ్రేడ్ సెపరేటెడ్ నిర్మాణాలు ఉన్నాయి .ఈ రహదారి ప్రాజెక్టులు పూర్తయితే గుజరాత్‌లో పారిశ్రామిక ప్రాంతాలు, నగరాలు, పోర్టుల మధ్య రవాణా మరింత సులభతరం కానుంది. రహదారులపై రద్దీ తగ్గడంతో పాటు సరుకు రవాణా వేగం పెరిగే అవకాశం ఉంది.

**ముంబైలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్**

వడోదర కార్యక్రమం అనంతరం ప్రధాని మోదీ మహారాష్ట్రలోని ముంబైకి వెళ్లనున్నారు. సాయంత్రం సుమారు 5.45 గంటలకు గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2026ను ప్రారంభించి ప్రసంగించనున్నారు. ఒకవైపు రూ.35 వేల కోట్లకుపైగా విలువైన మౌలిక వసతుల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టడం, మరోవైపు ప్రధానమంత్రి కార్యక్రమానికి ప్రజల ప్రవేశాన్ని పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించడం వడోదర పర్యటనలో ప్రత్యేకతగా నిలుస్తోంది. రిజిస్ట్రేషన్లు ప్రారంభమైన గంటలోనే సీట్లన్నీ బుక్ కావడం, 42 వేల మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో చేరడం కార్యక్రమంపై ప్రజల్లో ఉన్న ఆసక్తిని స్పష్టంగా చూపిస్తోంది.

# శాసనసభ కాదు.. దుశ్శాసనసభ

**రేవంత్ సర్కారుపై కేటీఆర్ ధ్వజం**

**హైదరాబాద్, మహా :** తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం, నిరసనలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులపై పోలీసులు కిరాతకంగా వ్యవహరించారంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభను కాంగ్రెస్ ప్రభుత్వం 'దుశ్శాసన సభ'గా మార్చివేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన పోలీస్ బృందం కిరాతకంగా వ్యవహరించాయని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ఎంత రెచ్చగొట్టినా ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరించాలని తమ అధినేత కేసీఆర్ సూచించారని కేటీఆర్ తెలిపారు. నాడు పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ టీషర్టులు ధరించి నిరసన తెలిపిన తరహాలోనే తాము కూడా అసెంబ్లీకి వెళ్లామని స్పష్టం చేశారు. అజాత శత్రువులుగా పేరున్న మాజీ మంత్రులు, మహిళా




ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై పోలీసులు ప్రవర్తించిన తీరును సమాజం నిశితంగా గమనించిందని అన్నారు. అసలు ఏ రూల్ ప్రకారం తమను అడ్డుకున్నారో చెప్పడానికి అధికారుల వద్ద సమాధానం లేదన్నారు. టీషర్టులపై ఎలాంటి అభ్యంతరకర పదాలు లేవని, అలా ఉన్నాయని అనడానికి డీసీపీ శిల్పవల్లి ఎవరని నిలదీశారు. రేవంత్ రెడ్డిని నిలదీస్తామనే భయంతోనే తమను అడ్డుకున్నారని, ఆ తర్వాత ఈ అంశాన్ని డైవర్ట్ చేయడానికి కొత్త నాటకాలకు తెరలేపారని ఆరోపించారు. సభలో జరిగిన గలాటాకు ఆద్యుడు ముఖ్యమంత్రేనని కేటీఆర్ విమర్శించారు. 'వలువలు విప్పుతా' అని మాట్లాడిన ముఖ్యమంత్రి ఈరోజు విలువల గురించి మాట్లాడటం, అసెంబ్లీలో బూతులు మాట్లాడే రేవంత్ రెడ్డి నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో డీ.కే. అరుణకు తాను, జగదీష్ రెడ్డి క్షమాపణలు చెప్పిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడు సభలో జరిగిన ఘటనకు రేవంత్ రెడ్డి స్పందించి క్షమాపణ చెప్పే వరకు వదిలిపెట్టేది లేదని, సభలో నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. సర్వభ్రష్ట ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్న రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.